ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం 8
జనవరి 2025





## మేడిపల్లిలో 2025 లయన్స్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ





మేడిపల్లి, రోమింగ్ న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ మేడిపల్లి వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2025,క్యాలెండర్ ను మేడిపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కేశవ నాదం గౌడ్ ఆవిష్కరించారు. మంగళవారం మేడిపల్లిలోని లయన్స్ క్లబ్ ఆఫీస్ లో క్లబ్ అధ్యక్షులు వేముల కేశవ నాదం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్లబ్ ఇన్స్టాలేషన్ చైర్మన్ అశోక్ మరియు సెక్రెటరీ పల్లె బాలరాజు గౌడ్, ట్రెజరర్ సందీప్, మరియు క్లబ్ క్యాంప్ చైర్మన్ డాక్టర్ అమరేందర్ మరియు ఉపాధ్యక్షులు మహేందర్ రావు ,ఊటికొండ రాజు ,శారద, లావణ్య, సావిత్రి ,దుర్గా గారు,చందన ,సదానందం గౌడ్,సారా శ్రీని వాస్ గౌడ్ ,నరసింహచారి,కిషోర్ ,మధు గౌడ్ ,సీనియర్ లైన్స్ క్లబ్ మెంబర్స్ మరియు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామీణ పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

### అంతర్జాతీయ లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కృష్ణ ప్రసాద్



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: మారుమూల ప్రాంతాలలో ఉన్న గ్రామీణ పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ పనిచేస్తుందని అంతర్జాతీయ లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కృష్ణ ప్రసాద్ అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం దాతారుపల్లిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బత్తిని రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన 'ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్' లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెల్త్ విషయంలో ఎల్లవేళలా జాగ్రత్తగా ఉండాలని, చిన్న సమస్యే కదా అని నిర్లక్ష్యంగా ఉంటే అనారోగ్యం బారిన పడాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామ ప్రజల్లో అనారోగ్య సమస్యలను గుర్తించి అప్రమత్తం చేయడం కోసమే లయన్స్ క్లబ్ ప్రతి ఊర్లో ఉచిత హెల్త్ క్యాంపులను నిర్వహిస్తోందన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా దాతరుపల్లిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చేపట్టిన ఉచిత వైద్య శిబిరంలో కన్ను, డెంటల్, పేయిన్ రిలీఫ్, ఆర్బీఎస్, జనరల్ చెకప్ కలిపి మొత్తం 365 మందికి పరీక్షలు చేసి అవసరమైన ట్యాబ్లెట్లు అందజేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తీగల రాములు, సెక్రటరీ బత్తిని రాజు, సీఐ రమేష్, విలేజ్ సెక్రటరీ అనురాధ, శివాలయం చైర్మన్ బత్తిని కృష్ణ, లయన్స్ క్లబ్ సిబ్బంది, పలు హాస్పిటళ్ల డాక్టర్లు తదితరులు ఉన్నారు.

## విపంచి ఫౌండేషన్ వారిచే గురుకులం స్టడీ మెటీరియల్ అందచేత




రామన్న పేట, రోమింగ్ న్యూస్: విపంచి ఫౌండేషన్ వారు ఈరోజు ప్రాథమిక పాఠశాల ఎల్లంకిలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురుకుల మెటీరియల్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ .కే. శేఖర్ రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు పౌండేషన్లు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడంతో పాటుగా పేద విద్యార్థులకు సహకారం సహాయం అందించినవారు అవుతారని తెలియజేశారు. విపంచి ఫౌండేషన్ చైర్మన్ గారు శ్రీ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉ ంటుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ప్రగతికి తమ వంతు సహాయ సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి లక్ష్మణాచారి నకిరేకంటి సతీష్ , అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు సోమిరెడ్డి పాల్గొన్నారు.

# నేడు ట్రస్మా జనరల్ బాడి : సాధుల మధుసూధన్

### ముఖ్యఅతిధిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరు

### హాజరుకానున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొన్నం ప్రభాకర్ గౌడ్

### పలువురు ఎమ్మెల్యేలు... ఎమ్మెల్సీలు రాకకు ఏర్పాట్లు పూర్తి చేసిన ట్రస్మా నేతలు



పటాన్ చెరు, రోమింగ్ న్యూస్: తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ బాడీ సభ బుధవారం నిర్వహించనున్నారు. పటాన్ చెరులోని ఎస్.వీ.ఆర్ గార్డెన్స్ లో భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి పి. రాఘవేంద్ర రెడ్డి లు తెలిపారు. సోమవారం పఠాన్ చెరులోని ఎస్.వీ.ఆర్ గార్డెన్స్ లో ఏర్పాట్లను పర్యవేక్షించిన సందర్భంగా వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, గౌరవ అతిథులుగా రోడ్లు, భవనాలు, సినిమా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రత్యేక ఆహ్వానితులుగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రికి సలహాదారు. వేమ నరేందర్ రెడ్డి,పటాన్‌చెరు ఎమ్మెల్యే జి. మహిపాల్ రెడ్డి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నైనీ రాజేందర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, జె డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే. రామ్ చంద్ర నాయక్, శాసనమండలి సభ్యులు, ప్రొఫెసర్ ఎం. కోదండరాం,శాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి తదితరులు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమం షెడ్యూల్: భోజనం: మధ్యాహ్నం 1:00 నుండి 2:00 గంటల వరకు సమావేశం: మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఈ సమావేశంలో విద్య, పాఠశాల నిర్వహణ, మరియు తెలంగాణలోని విద్యా రంగంపై ప్రభావం చూపుతున్న విధానాలపై ప్రధానమైన చర్చలు జరుగనున్నాయి. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఈ సమావేశంలో ట్రస్మా సలహాదారులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పల్లె వినయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై చౌటుప్పల్‌లో విద్యార్థులతో ప్రతిజ్ఞ







చౌటుప్పల్, రోమింగ్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించిన జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రవాణా శాఖ అధికారితో పాటుగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వినిరెడ్డి రాజు, గాంధీ గ్లోబల్ ట్రస్ట్ సభ్యులు వెంకట్ రెడ్డి, సిఐ మన్మథకుమార్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఈ సంవత్సరం నెలరోజులపాటు నిర్వహించుకుంటున్నాం ఇందులో భాగంగా ఈరోజు విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు ఎలా పాటించాలో తెలుపుతూ మరియు మైనర్ విద్యార్థులు డ్రైవింగ్ చేయకూడదని అలాగే వారి తల్లిదండ్రులు హెల్మెట్ ధరించి వెళ్లే విధంగా వారికి తెలపాలి... సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు....ఆటో లో పరిమితి కి మించి విద్యార్థులు, ప్రయాణికులు ప్రయాణించకూడదని వారికి అవగాహన కల్పిస్తూ నేటి బాలలే రేపటి పౌరులు కావు న బాల్యం నుంచే వారికి గంజాయి, మత్తు పానీయాలు,ర్యాష్ డ్రైవింగ్ వాటికి దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో... న్యాయ విజ్ఞాన సదస్సు



భువనగిరి, రోమింగ్ న్యూస్: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి వి. మాధవిలత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయమూర్తి బాల్య వివాహల నిషేధం, బాలకార్మిక నిర్మూలన, బాలలకు రాజ్యాంగ ప్రకారం ఉ న్న హక్కులు, బాల బాలికలకు ఏర్పాటు చేసిన జాతీయ న్యాయ సేవ పథకం అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్ రాంబాయి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయం పై దాడి అమానుషం



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: హైదరాబాద్ నాంపల్లిలో బీజేపీ ఆఫీస్ వద్ద జరిగిన ఘర్షణలో బీజేపీ కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారని బీజేవైఎం నాయకులు కొండ శివ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధర్నా పేరు మీద బీజేపీ కార్యాలయంపై దాడి చేయడం జరిగిందన్నారు. వెంటనే దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులకు అరెస్టు చేయాలని శివ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ కార్యాలయం పై దాడి చేయించడం సిగ్గుచేటని ఎవరైనా ప్రశ్నిస్తే మాట్లాడితే దాడులు చేయడం అలవాటుగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి దాడికి ప్రతి దాడి తప్పదని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మీద దాడి చేస్తామని బిజెపి బీజేవైఎం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడిస్తాము అని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నానని చెప్పారు. మరియు దాడి చేసిన నాయకులకు వెంటనే అరెస్టు చేయాలన్నారు. హత్యాయత్నం కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

# ఊరుగొండ లో లక్ష్మీనర్సింహస్వామి జాతర మహోత్సవం



### 12 రోజుల పాటు ఘనంగా కళ్యాణ మహోత్సవాల నిర్వహణ

### ఆలయ ప్రధాన అర్చకులు తుపురాణి శ్రీనివాసాచార్యులు వెల్లడి

దామెర, జనవరి 7(రోమింగ్ న్యూస్): దామెర మండలం ఊరుగొండ లక్ష్మీనర్సింహస్వామి అధ్యయన కల్యాణ మహోత్సవాలు ఈ నెల 7 నుంచి జరుగనున్నాయి.స్వామి వారి కల్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వాహకులు 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఈ క్రమంలో జనవరి 7 నుంచి 18 వరకు 12 రోజుల పాటు నిర్వహిం చనున్న అధ్యయన కల్యాణ మహోత్సవాలకు చుట్టు పక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకోనున్నారు.స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం వంటి పొరుగు జిల్లాల నుంచి కూడా భక్తులు వచ్చి దర్శించుకోనున్నారు.ఉత్సవాలకు లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం ముస్తాబు చేశారు.

#### శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ విశిష్టత ....

ఊరిగొండ లోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఈ ఆలయ విశిష్టత గురించి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ తుపురాణి శ్రీనివాసాచార్యులు తెలిపిన వివరాల ప్రకారం....ఈ ఆలయం అతి పురాతనమైనదని సుమారు 800 సంవత్సరాల క్రితం వెలిసిందని, కాకతీయ రాజులు కూడా ఈ దేవాలయాన్ని దర్శనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.గుట్టు పైన స్వామి వారి పాదాల ముద్రలు ఉంటాయని మొదటి గుట్టపైన ఉన్న స్వామివారు గుర్రం మీద వచ్చి గుట్టు కింద దేవాలయంలో వెలిసాడని తెలిపారు.ప్రతి సంవత్సరం సంక్రాంతికి యధావిధిగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయని స్వామి వారిని ఊరుగొండ ఊరిలో గల ప్రధాన దేవాలయం నుండి కళ్యాణం అనంతరం విడితి కొరకు ఏనుగు వాహనం పై తీసుకవచ్చి మూడు రోజులు గుట్టు దగ్గర గల దేవాలయంలో జాతర జరుగుతుందన్నారు. అనంతరం గంప్పవారి కోనేరులో స్నానం చేయించి నాగవెల్లి చేస్తారని ఈ దేవాలయం మన తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన దేవాలయాలలో ఒకటిగా నిలిచిందని తెలియజేశారు.

#### భక్తుల సౌకర్యార్థం వసతుల ఏర్పాటు...

గత కొన్నేళ్లుగా ఊరుగొండ గ్రామానికి చెందిన గొంది నర్సింహారె డ్డి(ఎస్ఆర్ఎ) తమ తల్లిదండ్రులు గొంది నర్సమ్మ-మల్లారెడ్డి (జీఎన్ఎం) కూడా జ్ఞాపకార్థం కళ్యాణ మహోత్సవాలకు ఏర్పాట్లు చేపట్టారు.ఊరుగొండలోని ప్రధాన దేవస్థానంతో పాటు గ్రామ సమీపంలోని గుట్ట వద్ద ఉన్న దేవాలయానికి సున్నంతో పాటు రంగులు వేయడం వంటి పనులను పూర్తి చేయించారు.అయితే దామెర మండలంతో పాటు ఆత్మకూరు, శాయంపేట, పరకాల, నడికూడ తదితర మండలాలే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి, స్వామి వారి ఆశీస్సులు తీసుకుంటారు.కాగా భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.



